తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగాం | ములుగు | ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | మహబూబాబాద్ | నిర్మల్ | మంచిర్యాల | కొమురం భీం అసిఫాబాద్

శనివారం 29 మార్చి 2025 | పేజీలు : 08





# ఆ అడవి బెబ్బులుల రాజ్యం

## 20కి పైగా పులుల సంచారం

- ఆదిలాబాద్ జిల్లాకు కూత వేటు దూరంలోనే..
- తరలి వస్తున్న వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్స్.

**అదీ ఓ చిట్టడవి. ఆ అడవిలో ఎటూ చూసినా బెబ్బులి పులులే కనిపిస్తాయి. అడవి అంతటా వాటిదే రాజ్యం. వాటి గాండ్రింపులు వినిపిస్తాయి. ఏవైపు నుంచి ఏ పులి వస్తుందోనన్న ఒకటే ఉత్కంఠ. ఆ అడవిలో పులుల రాజ్యంపై జనంసాక్షి అందిస్తున్న ప్రత్యేక కథనం**

ఆదిలాబాద్ ప్రతినిధి, (జనంసాక్షి)

పులి అనగానే అమ్మో పులి ఎక్కడ అని మనం భయపడి పోతాం. అటువంటిది పులిని మనం అతి సమీపం నుండి చూడడం అనేది అందరి కోరిక కానీ ఇది నిజం ఆ అడవిలో ఆర్చి, చావ, జంజీర్, ఫోర్ మార్క్ వాలి, డైజీ, తలాబ్ వాలి, సితార, వీర్, ఇలా పలు పేర్లు కలిగిన పులి రాజాలు ఒకటి కాదు రెండూ కాదు ఏకంగా 20 కి పైమాటే వాటి గాండ్రింపులతో ఆ చిట్టడవి లో నిత్యం సంచరిస్తుంటాయి. మనం పులులను అతి దగ్గర నుంచి చూసే అవకాశం జిల్లాకు అతి సమీపంలో,, తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దులో ఉన్న యావాత్మాల్ జిల్లా తిప్పేశ్వర్ గ్రామ శివారు ప్రాంతంలో ఈ పులుల అభయారణ్యం వేల హెక్టార్ల అడవి విస్తరించి ఉంది. తెలంగాణ సరిహద్దు కావడం ఆదిలాబాద్ జిల్లాకు ఈ అభయారణ్యం కేవలం కూత వేటు దూరంలోనే ఉండడం గమనార్హం. ఈ అడవి పక్కనే తెలంగాణా మహారాష్ట్రను కలుపుకుని పెన్ గంగా మహానది నీరు ఎప్పుడూ పుష్కలంగా పారుతూ ఉంటుంది. ఈ నది పక్కనే పులుల రాజ్యం కనిపిస్తుంది. పులులతో పాటు వేల సంఖ్యలో వివిధ రకాల వన్యప్రాణులు, ఎన్నో రకాల పక్షి జాతులు ఈ అడవిలో తల దాచుకుంటాయి. అడవిలో సఫారీలో గంటల కొద్ది మిగతా 2లో..

# సీసీఐ ఫ్యాక్టరీని తెరిపించకుండా ఏం చేస్తున్నారు?

- బీజేపీ ఎంఎల్ఏ, ఎంపీలు కేంద్రాన్ని ఎందుకు ప్రశ్నించడం లేదు
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ప్రశ్న




**ఆదిలాబాద్ ప్రతినిధి, (జనంసాక్షి) :** జిల్లా నియోజక వర్గంలో బీజేపీ పార్టీకి చెందిన ఎంఎల్ఏ, ఎంపీ లు ఉండి కూడా సీసీఐని ఎందుకు తెరిపించలేక పోతున్నారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొద్ది రోజులుగా జిల్లా కేంద్రంలో సీసీఐని పునఃప్రారంభించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదురుగా సీసీఐ సాధన కమిటీ ఆద్వర్యంలో నిరసన దీక్షలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం బహిరంగ సభ నిర్వహించారు ఈ కార్యక్రమానికి సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీఐ ఫ్యాక్టరీ మూత పడి నేటికీ 27 సంవత్సరాల కాలం పూర్తి కావస్తుందన్నారు. కానీ దానిని ఏ ఒక్క పార్టీ కూడా తెరిపించడంలో కృషి చెయ్యడం లేదన్నారు. ఎన్నికలు వస్తున్నాయంటే సీసీఐ ఫ్యాక్టరిని పావుగా వాడుకుని అధికారంలోకి రావడం శర మామూలుగా మారి పోయిందన్నారు. మేమంటే మేము తెరిపిస్తామని ఓటు మాకే వెయ్యాలని చెప్పి పలు పార్టీలు ఓట్లు దండు కోవడం మాయ మాటలు చెప్పడం తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖం ఛాటేయడం తప్పా చేసింది ఏమీ లేదన్నారు. ఇప్పుడు అదే జరుగుతుందన్నారు. ఆదిలాబాద్ జిల్లా నియోజక వర్గంలో బీజేపీ పార్టీకి చెందిన ఎంపీ ఎంఎల్ఏ లు ఇద్దరూ అధికారంలో ఉన్నారు. పైగా కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉంది. మరి ఈ ఇద్దరూ కలిసి ఫ్యాక్టరీనీ ఎందుకు తెరిపించడం లేదని ప్రశ్నించారు. సీసీఐనీ మళ్ళీ తెరిపించడం కేంద్ర ప్రభుత్వానికి ఏమాత్రం ఇష్టం లేదని ఆరోపించారు. ఫ్యాక్టరీని పూర్తిగా మూసి వెయ్యాలనే ఆలోచనతో కేంద్ర ప్రభుత్వం ఉందని ఆరోపించారు. వెంటనే సీసీఐ ఫ్యాక్టరీనీ తెరిపించి కార్మికులకు న్యాయం చెయ్యాలని మిగతా 2లో..

# డ్రగ్స్ ఫ్రీ జిల్లాగా మార్చండి

- ఎస్పీకి లంబాడీ స్టూడెంట్ ఆర్గనైజేషన్ వినతి



**మహబూబాబాద్ ప్రతినిధి, మార్చి 28 (జనం సాక్షి) :** డ్రగ్స్ నిర్మూలన, బెట్టింగ్ రహిత జిల్లాగా మార్చాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీకి లంబాడీ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ (ఎల్ఎస్ఓ) జిల్లా అధ్యక్షులు, గూగులోతు శివ వర్మ నాయక్ వినతి పత్రం అందజేశారు. మహబూబాబాద్ జిల్లాను డ్రగ్స్ గంజాయి, బెట్టింగ్ రహిత జిల్లాగా మార్చాలని లంబాడీ స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఎల్ఎస్ఓ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎల్ఎస్ఓ జిల్లా అధ్యక్షుడు గూగులోతు శివ వర్మ నాయక్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలోని గంజాయి డ్రగ్స్ నిర్మూలన కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహించి డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చాలని, అదేవిధంగా ఐపీఎల్ క్రికెట్ మొదలైన వేళ చాలామంది యువత బెట్టింగ్లకు పాల్పడుతున్నారని, మిగతా 2లో..

# తనిఖీల్లో బయట పడిన కుళ్లిపోయిన మాంసం

- పలు షాపుల్లో మున్సిపల్ అధికారుల తనిఖీ




**ఆదిలాబాద్ ప్రతినిది, (జనంసాక్షి) :** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో మున్సిపాలిటీ అదికారులు నిర్వహించిన తనిఖీల్లో ఓ బిర్యాని హోటల్లో నిలువ ఉంచిన కుళ్లిపోయిన మాంసం బయట పడిన ఘటన వెలుగు చూసింది. ఆ దృశ్యాలు చూసి అదికారులు నివ్వెరపోయారు. మున్సిపాలిటీ లోని శానిటరీ ఇనిస్పెక్టర్లు నరేందర్, శంకర్ ల ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి శుక్రవారం పట్టణంలో ఓ బిర్యాని హోటల్ ఇంకా మిగతా 2లో..

# ఆ అడవి బెబ్బులుల రాజ్యం

ప్రయాణం చేస్తున్న సమయంలో అందరిలో ఒకటే ఉత్కంఠ పులి ఎప్పుడు కనిపిస్తుందా, ఎక్కడి నుంచి వస్తుందా అని మన రెండు కళ్ళు ఆ అడవిలో అటూ ఇటూ నిఘా పెడుతుంటాయి. అప్పుడు పులి పొదల మాటు నుంచి మెల్లిగా నడుచుకుంటూ వస్తుంది. మన దగ్గరి నుంచే వెళ్ళిపోతుంది. ఈ అనుభూతి ఎన్నటికీ మరిచి పోలేనేది. ఎండాకాలం కావడంతో అడవిలో ఉన్న పులులు దాహం కోసం సమీప చెరువులు లేదా వాగుల వద్ద దాహోర్తి కోసం వస్తుంటాయి. ఒక్కో సారి పులి తన చిన్న పిల్లలతో కలిసి తిరుగుతూ కనిపిస్తుంది.ఆ సమయంలో మన సంతోషానికి హద్దే ఉండదు కాబోలు. దేశంలో ఉన్న పులుల అభయారణ్యం లలో ఈ ప్రాంతం ఒకటిగా స్థానం సంపాదించుకుంది. ఈ ప్రాంతంలో పులులు తాకిడి ఎక్కువ అవుతుండడం విషయాన్ని గమనించిన దేశంలోని వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్స్ నిత్యం ఈ అభయారణ్యం కు వచ్చి పులి ఫోటోలను తమ కెమెరాల్లో బందిస్తున్నారు. ఒక్కో సారి విదేశాల నుంచి కూడ విదేశీయులు తరలి వచ్చి ఇక్కడే మకాం వేసి డాక్యూ మెంట్రి వంటివి తీస్తూండడంతో ఇప్పుడు ఈ తిప్పేశ్వర్ వైల్డ్ లైఫ్ సాంచరికి ఎనలేని గుర్తింపు లభిస్తూ వస్తుంది. ఎండాకాలంలో ఈ అడవిలో ఉండే పులులను చూడడానికి ప్రతీ రోజూ వందల సంఖ్యలో పర్యాట కులు వస్తుంటారు. ఇందుకోసం నెలల తరబడి ముందే ఆన్ లైన్ తమ పేర్లను నమోదు చేసుకుంటారు. ఇందు కోసం ఆ ప్రాంతంలో రిసార్ట్ లు కూడ వెలిశాయి.

**వేల సంఖ్యలో వన్యప్రాణులు**

పులులకు ఆహారంగా ఈ అడవిలో వేల సంఖ్యలో చుక్కల దుప్పులు, అడవి పందులు, ఎలుగు బంట్లు, మను బోతులు, నెమళ్ళు, నక్కలు, తోడేళ్ళు, అడవి కుక్కలు, హైనాలు, ముళ్ళ పందులు, అడవి పిల్లులు,ఇలా రక రకాల వన్యప్రాణులు ఈ అడవిలో అటూ ఇటూ తిరుగుతూ కనిపిస్తుంటాయి. పులులు వీటినే వేటాడి ఆహారంగా తీసుకుంటూ ఇక్కడే నివసిస్తాయి.

**జిల్లా వైపు పులుల చూపు**

తిప్పేశ్వర్ అడవిలో పులుల సంఖ్య క్రమంగా పెరిగి పోతుండడం పులికి కావాల్సిన ఆవాసం అక్కడ దొరకక పోవడంతో కొన్ని పులులు పక్కనే కూత వేటు దూరంలో ఉన్న ఆదిలాబాద్ జిల్లా అడవుల వైపు దృష్టి సారిస్తున్నాయి. ప్రతీ సంవత్సరం అక్టోబర్ మాసం నుంచి డిసెంబర్ నెలలో తరచుగా ఇక్కడికి వచ్చి కొద్ది రోజుల పాటు ఉండి తిరిగి వెళ్ళి పోతుంటాయి. సరిహద్దు మధ్యలో ఉన్న పెన్ గంగా నదిని దాటి ఇక్కడికి రావడం పోవడం పరిపాటిగా మారిపోయింది.



## వైద్య ప్రజారోగ్య ఉద్యోగుల క్యాలెండర్ అద్భుతం

● జిల్లా కలెక్టర్ రాజార్షి షా

**ఆదిలాబాద్ ప్రతినిది (జనంసాక్షి) :** తెలంగాణా వైద్య ప్రజారోగ్య ఉద్యోగుల డైరీ అద్భుతం అని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. తెలంగాణా వైద్య ప్రజారోగ్య ఉద్యోగుల సంఘం యూనియన్ ఆద్వర్యంలో డైరీ, క్యాలెండర్ లను శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ రాజర్షి షా ముఖ్య అతిథిగా హాజరై డైరీని ఆవిష్కరించారు. క్యాలెండర్, డైరీ లు అద్భుతమని ఉద్యోగులకు తెలిపారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగులు నిబద్ధతతో రోగులకు సేవలు అందించాలని సూచించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఎప్పుడు కృషి చెయ్యడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో డీఎం హెచ్వో నరేందర్ రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ జెయ్ సింగ్ రాథోడ్, రిమ్స్ సూపరింటెండెంట్ అశోక్, డీటీసీఓ సుమలత, వైద్యులు సాధన, డీఎల్ఓ గజనన్, శ్రీధర్, సందీప్ జాదవ్,సాయిప్రియ సిరిన్, సంఘం జిల్లా అధ్యక్షుడు బండారి కృష్ణ, ప్రధాన కార్యదర్శి అల్లాడి రఘు రాం,కార్య నిర్వహణ అధ్యక్షుడు ఈ రమణా చారితో పాటు ఉద్యోగులు, సంపత్ కుమార్, కె.లీల,వెంకటమ్మ, సంతోష్ కుమార్, ప్రమోద్ కుమార్,అరుణ్, దయాకర్, సచిన్, నవాబ్, నాగ భూషణం, దేవిదాస్ లు పాల్గొన్నారు.

## సీసీఐ ఫ్యాక్టరీని తెరిపించకుండా ఏం చేస్తున్నారు?

సీపీఎం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. అప్పటి వరకు ఉద్యమాలు చేస్తూ ఉంటామని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి సీసీఐ ఫ్యాక్టరీని తెరిపించే విధంగా తగు చర్యలు చేపట్టి పూర్వ వైభవం తీసుక రావాలని సీసీఐ సాధన కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు. లేని పక్షంలో వచ్చే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్య క్రమాలు నిర్వహిస్తామని కేంద్రాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ ఫ్రీ జిల్లాగా మార్చండి

బెట్టింగ్లో యువత అప్పుల పాలై ఆత్మహత్యకు దారి తీస్తున్నారని, అటువంటి బెట్టింగ్ యాప్లను నిషేధించాలని జిల్లా ఎస్పీని కోరారు. ఈ కార్యక్రమంలో లంబాడి స్టూడెంట్ ఆర్గనైజేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేష్ నాయక్, గార్ల మండల అధ్యక్షులు మాలోత్ రమేష్ నాయక్, సీరోల్ మండల అధ్యక్షులు జవహర్లాల్ నాయక్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## తనిఖీల్లో బయట పడిన కుళ్లిపోయిన మాంసం

స్వీట్ హౌస్ కేంద్రంపై తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో భాగంగా ఓ బిర్యానీ హొటల్లో ఫ్రిజ్ లో దాచి పెట్టి ఉంచిన కుళ్లి పోయిన మాంసం నిలువ ఉంచడంను చూసి అదికారులు అవాక్కయ్యారు. అనంతరం ఓ స్వీట్ హౌస్ షాపు లో తనిఖీలు చేపట్టి అందులో కొద్దిరోజుల క్రితం నుంచి తయారు నిలువ చేసి ఉంచిన స్వీట్లను గుర్తించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడే హొటళ్ళపై ఇక నుంచి ఎప్పుడు అన్ని హొటళ్లలో తనిఖీలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. ఇందులో భాగంగానే కొన్ని రోజుల తరబడి ఫ్రిజ్ లలో కుళ్లి పోయిన మాంసం, కుళ్ళి పోయి ఉంచిన బిర్యానీ హొటల్, ఇంకా స్వీట్ హౌస్ లో తయారి చేసిన పలు నాసి రకం సీట్లను గుర్తించి వాటిని స్వాదీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు.ఈ హొటల్లపై శాఖా పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## గిరిజన విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించండి

● జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్ప



**మహబూబాబాద్ ప్రతినిధి, మార్చి 29 (జనంసాక్షి) :** మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ టోప్పో, గూడూరు మండలంలోని దామరవంచ గ్రామం లోని తెలంగాణ గిరిజన ట్రైబల్ వెల్ఫ ర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ బాయ్స్ వసతి గృహాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని పరిసరాలను పరిశీలించారు, ప్రభుత్వ నిబంధనల ప్రకారం పక్కాగా డైట్ మెనూ పాటించాలని, షెడ్యూల్ ప్రకారం పిల్లలకు ఆరోగ్య పరిక్షలు నిర్వహించాలని, ప్రతి సబ్జెక్టులో అత్యుత్తమ ఫలితాలను సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, రాత్రి సమయాలలో పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుత ఎండాకాలం దృశ్య కావాల్సిన సౌకర్యాలు కల్పించాలన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని అన్నారు. ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ వెంట కాలేజీ ప్రిన్సిపల్ హేమంత్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి,వీరాస్వామి మండల పంచాయతీ విస్తరణ అధికారి సత్యనారాయణ, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అశోక్ తదితరులు పాల్గొన్నారు

## ఏయంసి మాజీ చైర్మన్ తక్కళ్లపెల్లి నారాయణరావు తల్లి మృతదేహానికి ఎర్రబెల్లి నివాళి



**పర్వతగిరి, మార్చి 28 (జనం సాక్షి) :** పర్వతగిరి మండలంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, వరంగల్ అర్బన్ కో. ఆపరేటివ్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు శు క్రవారం ఏనుగల్లు గ్రామానికి చెందిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బావ మాజీ మార్కెట్ చైర్మన్ తక్కలపల్లి నారాయణరావు మరియు బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు తక్కలపల్లి భాస్కర్ రావుల మాతృమూర్తి సుభద్ర దేవి అనారోగ్యంతో ఈరోజు ఉదయం మృతి చెందగా వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించినారు.అదేవిదంగా మాజీ ఏ యం సి చైర్మన్ తక్కళ్లపెల్లి నారాయణ రావు తల్లీ ప్రార్థివా దేహమునకు బిఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీ ల జిల్లా నాయకులు, మండల నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీ లు ప్రజాప్రతినిధులు నివాళు లు అర్పించారు. వీరి వెంట వర్ధన్నపేట మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు, వర్ధన్నపేట మాజీ జడ్పీటీసీ మార్గం బిక్షపతి,బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, మాజీ ఏ యం సి డైరెక్టర్ బోయినపల్లి యుగంధర్ రావు స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు ఉన్నారు..

## ఇసుక క్వారీలను తనిఖీ కలెక్టర్ కుమార్ దీపక్, డిసిపి భాస్కర్



**చెన్నూర్, మార్చి 28 (జనం సాక్షి) :** కోటపల్లి మండలంలోని కొల్లూరు, ఎర్రాయిపేట గ్రామాలలో గల ఇసుక క్వారీలను ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా డిసిపి భాస్కర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా యజమానులతో వారు మాట్లాడుతూ ఇసుక లారీలను హైవే రోడ్డుపై నిలపడం వల్ల ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తుతాయని ఒకవేళ నిలిపినట్లైతే ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘన ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని , ఇసుక రవాణా నిబంధనల ప్రకారం తీసుకువెళ్లాలని అక్రమ ఇసుక రవాణా చేపట్టినట్లయితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ మంథని వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో అమలు చేయాలి

**మహా ముత్తారం మార్చి 28 (జనం సాక్షి) :** ఏఐసీసీ టీపీసీసీ ఆదేశాల మేరకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు నాయకత్వంలో ఆయిల్ కార్పొరేషన్ చైర్మన్ మంథని నియోజక వర్గం కోఆర్డినేటర్ జంగా రాఘవరెడ్డి మరియు దుదిల్ల శ్రీను బాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. శుక్రవారం బాబు భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం మహాముత్ర మండల కేంద్రంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాఘవరెడ్డి బుద్ధిలో శ్రీనుబాబు మాట్లాడుతూ మహాత్మా గాంధీ అంబేద్కర్ రాజ్యాంగాన్ని గౌరవించుకుందామని అన్నారు. ఈ విధానాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని అన్నారు మంథని నియోజక వర్గం వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో అమలు చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో పాదయాత్రలు చేసి విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకునికి సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లింగ మల్ల శారద, దుర్గయ్య మాజీ కో ఆప్షన్ నెంబర్ నజీర్ ఖాన్, మాజీ వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ ముక్కెర రాజమల్లు గౌడ్, మండల యూత్ అధ్యక్షులు వంశీరాజ్, గంట్ల దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 18 లీటర్ల నాటుసారా స్వాధీనం

**చిట్యాల మార్చి 28(జనం సాక్షి)** 18 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకుని ఏడుగురి పై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ రాజ సమ్మయ్య తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పాసిగడ్డ తండా, అందుకు తండా, లక్ష్మీపురం గ్రామాల్లో శుక్రవారం గుడుంబా స్థావరాలపై మెరుపు దాడులు నిర్వహించగా 18 లీటర్ల నాటుసార, 40 కేజీల చక్కెర, 5 కేజీల పట్టిక, 1400 లీటర్ల చక్కెర పానకం లభించగా వారిపై ఎక్సైజ్ చట్ట ప్రకారం కేసులు నమోదు చేశామని ఎక్సైజ్ సీఐ రాజసమ్మయ్య పేర్కొన్నారు.

## కోటగుళ్లలో ఆలయ ధర్మకర్త ఏవిఎల్యన్ రావు పూజలు



**గణపురం , మార్చి 28 (జనం సాక్షి) :** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోట గుళ్ళ లో శుక్రవారం మాస శివరాత్రి పర్వదినాన్ని పురస్కరిం చుకొని ఆలయ ధర్మకర్త అట్లూరి వెంకట లక్ష్మి నరసింహారావు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి గణపతి, నందీశ్వరుడు, గణపేశ్వరునికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# రేషన్ కార్డులను వెంటనే మంజూరు చేయాలి

- ప్రజా సమస్యలు పరిష్కారానికి వినతి పత్రం
- సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్



**భూపాలపల్లి, మార్చి 28 (జనంసాక్షి):** భూపాలపల్లి పట్టణ కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపటారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందని వెంటనే రేషన్ కార్డులను మంజూరు చేసి రాజీవ్ యువ వికాసం పథకాన్ని యాదవిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. సర్వే నెంబర్ 280లో పేదలు గుడిసెలు వేసుకొని భూపోరాటం చేస్తూ మూడు సంవత్సరాలు అవుతున్నప్పటికీ కూడా ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. భగత్ సింగ్ కాలనీ వాసులకు ఇంటి నెంబర్లను మంజూరు చేయాలని, మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు రెండు సంవత్సరాలు అవుతున్నప్పటికీ వృద్ధాప్య వితంతువు ఒంటరి మహిళ పింఛన్లు ఇవ్వడంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీ హామీల పథకాన్ని వెంటనే అమలు చేయాలని ప్రవీణ్ కోరారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని భూపాలపల్లి తహసిల్దార్‌కి వినతి పత్రాన్ని సమర్పించారు. సుమారు 300 మంది ధర్నాలో పాల్గొన్నరని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నేరెళ్ల జోసెఫ్, గడ్డం సింహాద్రి, ఎండి యాకుబ్ పాషా, పీక రవి, గోనెల తిరుపతి, దొంతరబోయిన అజయ్,బౌతు కమలాకర్ కొమ్మెర రమేష్ చారి, మేడి శేఖర్, గోలి లావణ్య, గడ్డం స్వరూప, పెద్దమామల సంధ్య, చిట్యాల తిరుపతమ్మ, మట్టి నాగమణి, ఇటుకల శ్రీలత, వాసం రజిత, పాండవుల రాజేశ్వరి, పోతుగంటి స్వప్న, కట్టగోల భారతి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి పెళ్ళికి కాంగ్రెస్ సర్కారు బాసట

- మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కారుకూరి రాంచందర్



**బెల్లంపల్లి, మార్చి 28, (జనంసాక్షి) :** పేదింటి పెళ్ళికి కాంగ్రెస్ సర్కారు బాసటగా నిలిస్తుందని బెల్లంపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కారుకూరి రాంచందర్ అన్నారు. శుక్రవారం ఆయన బెల్లంపల్లి మండలం పెర్కపల్లి గ్రామంలో కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని అన్నారు. పేదల కష్టాలు తెలిసిన పార్టీ కాబట్టే పేదల ఆర్థికాభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిందని అన్నారు. మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టనుందని వివరించారు. పేదింటి పెళ్లి అంటేనే ఎన్నో కష్టాలు అని, ఆకష్టాల్లో పాలు పంచుకోవడాని, ఆడపడుచుల అండగా ఉండటానికి కళ్యాణలక్ష్మి పథకం ద్వారా ఆర్థికంగా ఆదుకుంటుందని అన్నారు. పెర్కపల్లి గ్రామానికి చెందిన గోపె నిరోషా, దొరిశెట్టి భాగ్యలక్ష్మి, చంద్రగిరి నవ్య, జంగపల్లి శ్రావణిలకు కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. ఈకార్యక్రమంలో బెల్లంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగతి సత్యనారాయణ, సీనియర్ నాయకులు బాకం అంజయ్య, సందేలా మల్లేష్, గోపె స్వామి, బొలిశెట్టి సుధాకర్, సాగర్ల లక్ష్మణ్ పాల్గొన్నారు.

## నకిలీ పత్తి విత్తనాలతో రైతులు మోసపోవద్దు

- వ్యవసాయ అధికారిణి సృజన



**బెల్లంపల్లి, మార్చి 28, (జనంసాక్షి) :** రైతులు నకిలీ పత్తి విత్తనాలు వాడి మోసపోవద్దని బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల వ్యవసాయ అధికారిణి పుప్పాల సృజన అన్నారు. శుక్రవారం ఆమె నెన్నెల మండలంలోని మన్నెగూడెం గ్రామ శివారులోని వరి పొలాలను వ్యవసాయ అధికారిణి పుప్పాల సృజన, ఏఈఓ రాంచందర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి రైతులకు యాసంగి వరిలో వచ్చు తెగ్గులు పురుగుల నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. వచ్చే ఖరీఫ్ లో నాణ్యమైన, లైసెన్సు ఉన్న డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చెయ్యాలని అన్నారు. నకిలీ పత్తి విత్తనాలు కొనుగోలు చేసినా, అమ్మినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్లైసీల్ పత్తి విత్తనాలు వాడడం వల్ల చర్మ సంబంధం ఉన్న వ్యాధుల వచ్చే అవకాశం ఉందని అన్నారు. కాన్సర్ వంటి వ్యాధి వస్తుందని, పంటకు ఉపయోగపడే సూక్ష్మ జీవులు చనిపోయే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు బాణోత్ గోపాల్, గాజు మహేందర్, బానోత్ మోహన్, ఇతర రైతులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ పార్టీ ధ్యేయం: జంగా రాఘవరెడ్డి



**కాటారం , మార్చి 28(జనంసాక్షి):** భారత రాజ్యాంగం రక్షణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర సహకార ఆయిల్ సీడ్ ఉత్పత్తిదారుల కార్పొరేషన్ చైర్మన్ మంథని నియోజకవర్గ కోఆర్డినేటర్ జంగా రాఘవరెడ్డి అన్నారు. రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని అయ్యప్ప ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ సన్నాహక కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జంగా రాఘవరెడ్డి, దుదిల్ల శ్రీనుబాబు హాజరై మహాత్మా గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో ఎంతోమంది త్యాగాధనులు ప్రాణాలు అర్పించి సాధించిన స్వతంత్రాన్ని అంబేద్కర్ పేదల కోసం బలహీన వర్గాల కోసం రచించిన రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్ర జరుగుతుందని ప్రతి ఒక్క భారతీయ పౌరుడు దీన్ని తీవ్రంగా ఖండించాలన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. రాజ్యాంగం అంబేద్కర్ పై జరుగుతున్న కుట్రలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు గ్రామ గ్రామానికి తిరిగి ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. రాజ్యాంగం రక్షణ కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని సూచించారు. కార్యక్రమం అనంతరం మొదటిసారిగా ఈ ప్రాంతానికి వచ్చిన జంగా రాఘవరెడ్డిని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాపు, డిసిసి ఉపాధ్యక్షులు గద్దె సమ్మిరెడ్డి, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, తొట్ల తిరుపతి యాదవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గద్దల రమేష్, చీమల రాజు, కుంభం రమేష్ రెడ్డి, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## భౌతికశాస్త్రం పరీక్ష ప్రశాంతంగా నిర్వహణ

**భూపాలపల్లి , మార్చి 28 (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని 20 పరీక్షా కేంద్రాలలో భౌతిక శాస్త్రం పరీక్ష ఈరోజు ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్ ప్రకటనలో తెలియజేశారు. 3449 విద్యార్థులకు 3442 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. 7గురు విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. సబ్ కలెక్టర్ శ్రీ మాన్ సింగ్ మహదేవ్పూర్ బాలురు,బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించారు.జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్యాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మొగుళ్లపల్లి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మొట్లపల్లి, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల చిట్యాలను సందర్శించారు. ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి మందల రవీందర్ రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూపాలపల్లి ఆశ్రమ పాఠశాల భూపాలపల్లి ల ను సందర్శించారు. రెండు ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు జిల్లాలోని పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశాయి. పరీక్షా కేంద్రాలలో వైద్యము, విద్యుత్తు, రవాణా సౌకర్యము, పోలీసు బందోబస్తు, త్రాగునీటి సౌకర్యం తదితర మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్లు ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు.

## జల్లి హైస్కూల్‌లో ఏక్‌థా భారత్ శ్రేష్ఠ భారత్



**చెన్నారావుపేట, మార్చి 28 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని జల్లి హైస్కూల్ పాఠశాలలో ఏక్ థా భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారిని బైరి సరళ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. భారత దేశంలో భిన్నత్వంలో ఏకత్వం గురించి మన సంప్రదాయాల గురించి క్లుప్తంగా వివరించారు. విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేశ్వర చారి, జగన్ మోహన్ , వెంకటేశ్వరరావు, సరిత, శైలజ, అశోక్, భిక్షపతి, సుభాష్, సిఆర్పి శిల్ప, పాల్గొన్నారు.

## రేషన్ కార్డు దారుని దగ్గర బియ్యం కొంటే కేసులు పెడుతాము

- ఎమ్మార్వో సత్యనారాయణ



**శాయంపేట, మార్చి 28 (జనంసాక్షి):** శాయంపేట మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోనిరేషన్ షాప్స్ డీలర్స్‌తో సమావేశము ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మార్వో సత్యనారాయణ తెలిపారు. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం ఏప్రిల్ నుండి రేషన్ కార్డు దారులకు ప్రభుత్వం సన్న బియ్యం సరఫరా చేస్తుంది కాబట్టి , డీలర్స్ వద్ద ఏమైనా మార్చి నెల దొడ్డు బియ్యం నిల్వలు ఉంటే అట్టి నిల్వలనుపై నుండి ఆదేశాలు వచ్చేంత వరకు భద్ర పరచలని ,ఎట్టి పరిస్థితుల్లో దొడ్డు బియ్యం ఇవ్వరాదని , సన్న బియ్యం మాత్రమే ఇవ్వాలని ప్రతి రోజు షాప్స్ ఉదయం 7 గం.లకు తీయాలని ,ఎట్టి పరిస్థితుల్లో కార్డ్ దారునికి డబ్బులు ఇచ్చి బియ్యం కొనకూడదు అని అన్నారు.అలాంటి కంప్లైంట్స్ వస్తె 6-%ూ% కేసులు పెట్టు తామని హెచ్చరించడం జరిగినది అని తెలిపారు. ఈ సమావేశంలోకు ఇద్దరు ఆర్ఐలతో పాటు మరియు డీలర్స్ పాల్గొన్నారు అని తెలిపారు.

## ఘనంగా షబే ఖదర్ వేడుకలు

- ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ముస్లింలు



**చెన్నారావుపేట, మార్చి 28 (జనంసాక్షి):** పరమ పవిత్ర మాసం రంజాన్‌లో షబే ఖదర్ వేడుకలను ముస్లింలు ఘనంగా నిర్వహించుకున్నారు. షబే ఖదర్ వేడుకలను పురస్కరించుకొని గురువారం అర్ధరాత్రి వరకు తమ ఆరాధ్య దైవమైన అల్లాను స్మరించుకుంటూ ప్రత్యేక ప్రార్థనలు (నమాజ్)ను నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని పాత మగ్దుంపురం గ్రామంలోని మజీదే మహమ్మదీయ మసీదులో పేష్ ఇమామ్ సాబ్ ఇజాస్ ఖురాన్ లోని ప్రవచనాలను చదివి వినిపించారు. ప్రతి ఒక్కరూ దైవ చింతనను అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం నర్సంపేటకు చెందిన మసూద్ పేష్ ఇమామ్ సాబ్ ఇజాస్, మౌజన్ సాబ్ షేక్ మహమ్మద్ లను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మజీదే మహమ్మదీయ మసీదు సదర్ సాబ్ షేక్ యాకూబ్ పాషా, మహమ్మద్ ఖయాజ్, పటాన్ వలి, షేక్ వలి, హుస్సేన్, అంకుష్, సయ్యద్ బషీర్, జానీ, పటాన్ యాకూబ్, మదార్, అక్రమ్, ఖయ్యూం, సలీం, ఇమ్రాన్, ఖాసిం, గోరేమియా, కరీం, లక్కీ, యాకూబ్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై ప్రమాదాలు జరగకుండా నివారించాలి

- ప్రమాదాలు కారణమయ్యే ప్రాంతాలను గుర్తించి రక్షణ జాగ్రత్తలు తీసుకోవాలి
- అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జీ



**ములుగు ప్రతినిధి, మార్చి 28(జనంసాక్షి) :** జిల్లాలో రోడ్లపై ప్రమాదాలు జరగకుండా నివారించాలని, ప్రమాదాలు కారణమయ్యే ప్రాంతాలను గుర్తించి రక్షణ జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి అధికారులను ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి తన ఛాంబర్లో జిల్లాలో ఉన్న జాతీయ రాష్ట్ర రహదారులపై ప్రమాదాలు తగ్గించడానికి అవలంబించాల్సిన విధానాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆర్డీఓ వెంకటేష్, డిఎస్పి రవీందర్ లతో కలసి జిల్లా రోడ్డు సేఫ్టీ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారులపై ఎక్కువగా ప్రమాదాలు చోటుచేసుకునే ప్రాంతాలలో ప్రమాదాలు జరగకుండా నివారించడం కోసం పోలీసు, రోడు భవనాలు, ఎక్సైజ్, ఆర్టీవో, ఆర్టీసీ తదితర శాఖలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జాతీయ రహదారి 163 పై ఎక్కువగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, ఆ ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ వద్ద ఎటువంటి చర్యలు తీసుకోవాలి అనే విషయాలపై సమావేశంలో చర్చించారు. మొదట అధికంగా ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ ప్రాంతాల వద్ద పోలీసులు, ఆర్ అండ్ బి అధికారులు వెళ్లి తనిఖీ చేసి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నివేదిక ఇవ్వాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. వేగాన్ని తగ్గించే నివారణ చర్యలు ఏమైనా ఉంటే వాటిని అభివృద్ధి చేయాలని, వేగాన్ని తగ్గించడానికి బారికేట్స్ తో పాటు, డంబుల్ స్ట్రిప్స్ పెట్టాలని, సైన్ బోర్డ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. సాంకేతిక సమస్య వల్ల ఒక ప్రమాదం కూడా జరగవద్దని, అని శాఖలు సమన్వయతో పనిచేసి ప్రాణాలను నిలబెట్టాలని కోరారు. డిఎస్పి రవీందర్ మాట్లాడుతూ, ప్రమాదాలు జరగకుండా పోలీస్ శాఖ ఇతర శాఖలతో సమన్వయంగా పనిచేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, ఆర్టీసీ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 30 సంవత్సరాల పోరాట ఫలితమే మంద కృష్ణకు పద్మశ్రీ

- ఏప్రిల్ 12న మందకృష్ణకు ఘన సన్మానం



**స్టేషన్ ఘన్పూర్, మార్చి 28 (జనంసాక్షి) :** మాదిగల, మాదిగల ఉప కులాలకు న్యాయం జరగాలని మాదిగలను ఏబిసిడిలుగా వర్గీకరించాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ( ఎమ్మార్పీఎస్) స్థాపించి గత 30 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం నిర్వహించి మాదిగలు మాదిగ ఉపకులాలను ఒకే తాటి పైకి తీసుకువచ్చి రిజర్వేషన్ల అమలు నిర్ణయంపై విజయం సాధించిన పద్మశ్రీ అవార్డు అందు కున్న మందకృష్ణ మాదిగకు ఘనసన్మానం నిర్వహించ డం జరుగుతుందని జెడ్పి స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ మారపాక రవి, మాదిగ రాజకీయ ఐక్యవేదిక నాయకులు ఇల్లందుల సుదర్శన్, బొడ్డు ప్రభుదాస్, తాటికొండ సురేష్ కుమార్, గుర్రం యాదగిరి, చాడ కుమార్, రాజారపు యాదగిరి,గండి యాదగిరి, కనకం గణేష్ అన్నారు. డివిజన్ కేంద్రంలోని బాబు జగ్జీవన్ రావు విగ్రహం ముందు శుక్రవారం ఏర్పాటు చేసిన మాదిగ రాజకీయ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నియోజక వర్గ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ 12వ తేదీన డివిజన్ కేంద్రంలో పద్మశ్రీ అవార్డు వచ్చిన మందకృష్ణ మాదిగ కు 20 వేలకు పైగా మందితో మందకృష్ణ మాదిగకు ఘన సన్మానం కార్యక్రమం పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమానికి నియోజకవర్గం లోని 7 మండలాల మాదిగలు,మాదిగ ఉపకులాలు,మేధావులు, ఉద్యోగులు, ప్రజలు, మహిళలు యువత హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మాదిగ రాజకీయ ఐక్యవేదికనాయకులు గుర్రం రాజు, గబ్బేట బుచ్చయ్య, కొత్తపల్లి బిక్షపతి, సింగపురం నాగయ్య,జీడి కొర్నెల్, గడ్డమీది వెంకటస్వామి, కనకం గణేష్,మారేపల్లి ప్రసాద్,డాక్టర్ కొంగర కుమార్, గుండె మల్లేష్, గుర్రం చిట్టి బాబు, పరుశరాములు, చాడ మహేందర్, చింత శ్రీనివాస్, మోతే నరసయ్య, కనకం లక్ష్మీనారాయణ, మాతంగి దేవయ్య, మారపాక రాము లు, అశోక్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం

- అసెంబ్లీలో నియోజకవర్గ సమస్యల్ని ప్రస్తావించని భూపాలపల్లి ఎమ్మెల్యే
- గాంధీనగర్ ఇండస్ట్రియల్ కారిడార్ శిలాఫలకానికే పరిమితమైంది
- తెలంగాణ బిజెపి అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి



**గణపురం, మార్చి 28 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగా ల్లో పూర్తిగా విఫలమైందని తెలంగాణలో భారతీయ జనతా పార్టీ ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషిస్తుందని తెలంగాణ బిజెపి అధికార ప్రతి నిధి చందుపట్ల కీర్తి రెడ్డి సత్యపాల్ అన్నారు. శుక్రవారం గణపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ బుధవారం నిర్వహించిన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడా నికి సమయం సరిపోతుందన్నారు. రాష్ట్రంలో తాగు సాగు నీరందక రైతాంగం ఇబ్బంది పడుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. తెలంగాణ వ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై తమ పార్టీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు చట్టసభల్లో ప్రభుత్వాన్ని నిలదీశా రని ఆమె అన్నారు. రాష్ట్రంలో విద్యారంగం నిర్వీర్యమైందని విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కీర్తి రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో బిఆర్ఎస్ పా ర్టీ ప్రజా సమస్యలను ప్రస్తావించడంలో విఫలమైందని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆరోపణలు చేయడం తిరిగి కాంగ్రెస్ బిఆర్ఎస్ పై ఆరోపణలు చేయడం జరిగిందే తప్ప ప్రజా సమస్యలను ప్రస్తావించడంలో రెండు పార్టీలు విఫలమయ్యాయని అన్నారు. చట్టసభల సమయం వృధా అవ్వడం తప్ప ప్రజా సమస్యలపై చర్చించిన పాపాన పోలేదన్నారు. అదేవిధంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారా యణ రావు నియోజకవర్గ సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించడంలో విఫలమయ్యారని మొక్కుబడిగా కొన్ని విషయాలు మాత్రమే అసెం బ్లీలో ప్రస్తావించారని కీర్తి రెడ్డి ఈ సందర్భంగా అన్నారు. ముఖ్యంగా మండలంలోని గాంధీ నగర్లో ఇండస్ట్రియల్ కార్యులర్ కోసం శిలా ఫలకం వేసి సంవత్సరం గడుస్తున్నా ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఆమె విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నిశిదర్ రెడ్డి, పార్లమెంట్ కో కన్వీనర్ ప్రసాద్ రావు, గణ పురం మండల శాఖ అధ్యక్షులు ఊర నవీన్ రావు,రేగొండ మండల మాజీ అధ్యక్షులు తిరుపతి రెడ్డి,సోషల్ మీడియా కన్వీనర్ దుగ్యల రామ్ చందర్ రావు, నాయకులు మంద మహేష్, ప్రవీణ్, రాజు, విప్లవ రెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ సరుకులు పంపిణీలో జాగ్రత్తలు పాటించాలి

- కాటారం తాహసిల్దార్ నాగరాజు



**కాటారం, మార్చి 28 (జనంసాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పేద ప్రజలకు అందవలసిన రేషన్ సరుకులను సక్రమంగా పంపిణి చేయాలని కాటారం తహసీల్దార్ నాగరాజు పేర్కొన్నారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం లో రేషన్ డీలర్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం తరఫున అందిస్తున్న నిత్యవసర సరుకులను సకాలంలో అందించాలని పేర్కొన్నారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన రేషన్ దుకాణాల స్థలంలోనే సమయ సూచిక ప్రకారంగా ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. అలాగే ప్రతి దుకాణం ముందర దుకాణం పేరు వివరాలను తెలియజేసే వివరాలు నేమ్ బోర్డును విధిగా ప్రదర్శించాలని ఆదేశించారు. బియ్యం పంపిణీలో అవకతవకలు లేకుండా అర్హులైన వారందరికీ సక్రమంగా పంపిణీ జరగాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పీ డీ ఎస్ బియ్యం పక్కదారి పట్టకుండా డీలర్లు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. డీలర్లు తమ డీలర్స్ షిప్ పత్రాలను పునరుద్ధరించుకోవాలని అన్నారు. దుకాణాల తనిఖీకి వచ్చిన అధికారులకు రేషన్ డీలర్లు రికార్డుల విషయంలో సహకరించాలని తాసిల్దార్ నాగరాజు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ మార్క రామ్మోహన్ గౌడ్, గిర్ధవార్ వెంకన్న, రేషన్ దుకాణ డీలర్లు పాల్గొన్నారు.

# నల్లటి బ్యాడ్జీలతో నిరసన తెలిపిన ముస్లింలు సోదరులు



**కాటారం, మార్చి 28, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం లోని ముస్లిం సోదరులు వక్ఫ్ సవరణ బిల్లు 2024కి నిరసనగా రంజాన్ చివరి శుక్రవారం అల్విదా జుమా నాడు దేశవ్యాప్తంగా ఉన్న ముస్లింలు చేతికి నల్లటి బ్యాండ్లు ధరించాలని ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్లా బోర్డు (ఎఐఎంపిఎల్బి) పిలుపు మేరకు కాటారం ముస్లింలు శుక్రవారం మధ్యాహ్నం మస్జిద్ కు నల్లటి ధరించి హాజరయ్యారు. ఈ సందర్భంగా గారేపల్లి మస్జిద్ ప్రెసిడెంట్ షేక్ అమీర్ మాట్లాడుతూ. ఈ బిల్లు ముస్లింల మసీదులు, ఈద్గాలు, మదర్సాలు, దర్గాలు, ఖానాలు, స్మశానవాటికలు, ధార్మిక సంస్థలను లాక్కునేందుకు ఉద్దేశించిన కపటకుట్రగా పేర్కొన్నారు. ఈ బిల్లుని వ్యతిరేకించడం దేశంలోని ప్రతి ముస్లిం బాధ్యత అని అన్నారు. జుముఅతుల్ విదా ఉన్నందున మసీదుకు వచ్చే సమయంలో ముస్లింలందరూ నల్లటి బ్యాండ్ ధరించి శాంతియుతంగా , మౌనంగా నిరసన తెలపడం జరిగిందన్నారూ. ఈ కార్యక్రమంలో మత పెద్దలు ,ముస్లిం సోదరులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్పై జాతీయ ఎస్సీ కమిషన్ ఫిర్యాదు



**కాటారం, మార్చి 28(జనంసాక్షి):** జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్పై కాటారం మండలం గారెపల్లి గ్రామానికి చెందిన రామిళ్ళ రాజు జాతీయ ఎస్సీ కమిషన్ కు పిర్యాదు చేశారు. రాజు తండ్రి మల్లయ్య గతంలో కౌలు రైతు వ్యవసాయం చేస్తూ అప్పుల పాలై ఆత్మహత్య చేసుకోగా ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు. జిల్లా వచ్చిన లిస్ట్ లో పేరు వచ్చినప్పటికీ తండ్రి సంభందించిన చెక్కును తర్వాత కూడా తప్పించారని గత సోమవారం ప్రజావాణిలో కలెక్టర్కు దరఖాస్తు ఇచ్చినాడు. అదే సమయంలో కలెక్టర్ దురుసుగా ప్రవర్తించి సరైన సమాధానం ఇవ్వకుండా వెళ్ళగొట్టారని ఆవేదన చెందారు. ఇట్టి విషయాన్ని జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ సునీల్ కుమార్ గారికి తమకు న్యాయం చేయాలని దరఖాస్తు చేసుకున్నారు . గతంలో ఎన్నోసార్లు కలెక్టర్ గారికి దరఖాస్తు విన్నవించుకున్న సరిగా న్యాయం చేయలేదని వాపోయారు. కుటుంబానికి దక్కాల్సిన ఆర్థిక సహాయం అందేవరకు పోరాటం చేస్తూనే ఉన్నారు. ఏదైనా పోరాటం న్యాయపరంగా చెందాల్సిన ఆర్థిక సాయం అందాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# డ్రగ్స్ నిర్మూలన బెట్టింగ్ రహిత జిల్లాగా మార్చాలి

- లంబాడి స్టూడెంట్ ఆర్గనైజేషన్ బృందం



**మహబూబాబాద్ బ్యూరో,(జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లాను డ్రగ్స్ గంజాయి, బెట్టింగ్ రహిత జిల్లాగా మార్చాలని లంబాడీ స్టూడెంట్ ఆర్గనైజేషన్ జిల్లా బృందం గౌరవ ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎల్ఎస్ఓ జిల్లా అధ్యక్షుడు శివ వర్మ నాయక్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలోని గంజాయి డ్రగ్స్ నిర్మూలన కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహించి డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చాలని, అదేవిధంగా ఐపీఎల్ క్రికెట్ మొదలైన వేళ చాలామంది యువత బెట్టింగ్లకు పాల్పడుతున్నారని, బెట్టింగ్లో యువత అప్పుల పాలై ఆత్మహత్యకు దారి తీస్తున్నారని, అటువంటి బెట్టింగ్ యాప్లను నిషేధించాలని జిల్లా ఎస్పీని లంబాడీ స్టూడెంట్ ఆర్గనైజేషన్ మహబూబాబాద్ జిల్లా కమిటీ కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎస్ఓ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేష్ నాయక్, ఎల్ ఎస్ ఓ గార్ల మండల అధ్యక్షులు మాలోత్ రమేష్ నాయక్, సీరోల్ మండల అధ్యక్షులు జవహర్లాల్ నాయక్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలపై రైతులతో అవగాహనా ర్యాలీ

**బెల్లంపల్లి, మార్చి 28, (జనంసాక్షి) :** బెల్లంపల్లి మండల అకెనపల్లి గ్రామంలో శుక్రవారం వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ, పంచాయతీ రాజ్ శాఖల ఆధ్వర్యంలో నకిలీ పత్తి విత్తనాలపై రైతులతో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా బెల్లంపల్లి ఏడిఏ రాజనరేందర్ మాట్లాడుతూ రైతులు నకిలీ పత్తి విత్తనాలు వాడొద్దని సూచించారు. రైతులు విత్తనాలను లైసెన్స్ కలిగిన దుకాణలలో మాత్రమే కొనుగోలు చేసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన వస్తువులకు రసీదు పొంది, పంట అమ్ముకునే వరకు రసీదులు భద్రపరుచుకోవాలని సూచించారు. విడిగా, లూస్ విత్తనాలు కొనొద్దని అన్నారు. ఊళ్లలో దళారుల వద్ద విత్తనాలు కొనొద్దని, కొని మోసపోవద్దని అన్నారు. అనంతరం వ్యవసాయ అధికారి ప్రేమాకుమార్ మాట్లాడుతూ రైతులు ఎవరుకూడా నిషేధిత గ్లైసిల్ పత్తి సాగు చెయ్యకూడదని, నిషేధిత గ్లైపోసెట్ కలుపు మందును వాడొద్దని అన్నారు. గ్లైసిల్, గ్లైపోసెట్ ద్వారా నేల ఆరోగ్యంతో పాటు రైతుల ఆరోగ్యం పాడవుతుందని అన్నారు. గ్లైసిల్, గ్లైపోసెట్ వాడకం వల్ల చెరువులు కలుషితం అవుతున్నాయని, రైతులు ప్రభుత్వం నోటిఫై చేసిన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేసి విత్తుకోవాలని సూచించారు. అనంతరం తాళ్ల



గురిజాల ఎస్సై రమేష్ మాట్లాడుతూ గ్లైసిల్, గ్లైపోసెట్ విత్తన, కలుపు మందు రవాణాపై గట్టి నిఘా పెట్టామని అన్నారు. రైతులు నిలువ చేసుకున్న, కలిగి ఉన్న, రవాణా చేసిన, కొనుగోలు చేసిన విత్తుకున్నా నేరస్తులేనని, కఠినంగా శిక్షర్హులేనని తెలిపారు. నకిలీ విత్తనాలను నిలువ చేసిన వారి వివరాలు అందిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని వివరించారు. అనంతరం గ్రామంలో రైతులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో గురజాల ఏఎస్సైమజార్, ఎంపీవో శ్రీనివా స్, ఏఈఓ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శిశ్రీనివాస్,రైతులుపాల్గొన్నారు.

# హామీలను అమలు చేయాలి

◆ **కేజీ కేఎస్ రాష్ట్ర కార్యదర్శి బూడిది గోపి**

**బచ్చన్నపేట మార్చి 29 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కేజీ కేఎస్ రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎస్. వి. ఫంక్షన్ హాల్లో కల్లుగీత కార్మిక సంఘం మండల సమావేశం మండల అధ్యక్ష కార్యదర్శు లు యాదండ్ల పరంధామ. పోతుగంటి కృష్ణమూర్తి అధ్యక్షతన సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య లు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో గీత కార్మికుల సంక్షేమానికి 68 కోట్లు మాత్రమే ప్రకటించారు. వీటితో గీతా కార్మికుల అభివృద్ధి సంక్షేమం ఎలా జరుగుతుందని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నామన్నారు. రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ఎక్స్ గ్రేషియా 12 కోట్ల రూపాయలు విడుదల చేయాలి వృత్తులలో అత్యంత ప్రమాదకరమైన వృత్తి కల్లుగీత వృత్తి అని ప్రమాదం అని తెలిసినా కల్లుగీత కార్మికులు తమ జీవనోపాధి కోసం గత్యంతరం లేని పరిస్థితులలో కల్లుగీత వృత్తిలో కొనసాగుతున్నారని అన్నారు. ప్రమాదవశాత్తు తాటి చెట్ల పై



నుండి పడి తీవ్ర గాయాల పాలైన పర్మినెంట్ డిజబిలిటి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు బండపల్లి శంకరయ్య , బైరగోని వెంకటయ్య,, మనమైన వెంకటేష్ గౌడ్, కేజీ కేఎస్ మండల నాయకులు బైరగోని బలరాములు, సిద్ధులు, అంజయ్య, సత్తయ్య, యాదండ్ల శ్రీనివాస్, దూడల ప్రశాంత్, బత్తిని రాజు, బెజ్జం రమేష్, తాళ్లపల్లి ఆంజనేయులు, బుసిగంపల చంద్రయ్య, ముసిని వెంకటేష్, మహేష్, కోల రాములు, శ్రీరాములు, ఉప్పలయ్య, కుమార్, ఎలికట్ట చంద్రయ్య, కోళ్ల రమేష్, నర్మట కనుకయ్య, రాజ, దయాకర్ పాల్గొన్నారు.

# రైతుల ఆత్మ గౌరవాన్ని పెంచడమే భూమాత లక్ష్యం

◆ **రాష్ట్ర అధ్యక్షుడు బొజ్జ సమ్మయ్య యాదవ్**

**స్టేషన్ ఘన్పూర్, మార్చి 28 (జనంసాక్షి) :** రైతుల ఆత్మగౌరాన్ని పెంచడంతో పాటు, వారి సమస్యలపై నిరంతర పోరాటాలు నిర్వహిస్తూ సమస్యల పరి ష్కారానికి కృషి చేయడమే భూమాత రైతు సంక్షేమ సంఘం లక్ష్యం అని భూమాత రైతు సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొజ్జ సమ్మయ్య యాదవ్ అన్నారు. చిల్పూర్ మండలంలోని వెంకటేశ్వర పల్లి గ్రామంలో గల భూమాత సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసి న విలేకరుల సమావేశానికి భూమాత రైతు సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సాదం గట్టయ్య యాదవ్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు బొజ్జ సమ్మయ్య



యాదవ్ మాట్లా డు తూ రైతు పదిమంది దగ్గర చేయి చాపకుండా, పది మందికి పెట్టేలా ఎదగాలనిఅన్నారు. గత ప్రభుత్వం ధరణి పేరుతో భూముల విషయ ంలో ఇష్టానుసారంగా వ్యవహరించి ఎంతో మంది రైతులను ఇబ్బందు లకు గురిచేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతు లకు మేలు చేయాలనే ఉద్దేశంతో భూభారతి తీసుకు రావడం జరిగిందని అన్నారు. భూభారతి తీసుకురావడం చాలా సంతోషకరమని ఈ పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలని విన్నవించుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా,ఎలాంటి సమస్యలు వచ్చినా భూమాత రైతు సంక్షేమసంఘం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించి రైతులసమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.,రైతులకు సబ్సిడీపై రైతు సంక్షేమ పథకాలు అందరికీ అందేల కృషి చేయాలన్నారు. నిరుద్యోగ యువతకు డైరీ ఫార్మ్, పౌల్ట్రీ ఫార్మ్ వ్యవసాయ యంత్రాలు అందజేసి యువత వ్యవసా యంపై ఇష్టపడే విధంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు.ప్రతిగ్రామంలో ఉన్న ప్రభు త్వ భూమిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, రైతులు పండించిన ధాన్యం నిలువ చేసుకోవడానికి ప్రతిగ్రామంలో గోదాము లు నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. పనిక ఆహార పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేసి ఉపాధి కూలీలు రైతుల పంట పొలాల్లో పనులు చేసేలా ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. రైతు సంక్షేమ లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని భూ భారతి పథకం పటిష్టంగా అమలు చేయాలని కోరారు. రైతులకు ఎలాంటి సమస్యలుఉన్న భూమాత సంక్షేమ సంఘానికి తెలియజేస్తే భూమాత కమిటీ ఆధ్వర్యంలో సమస్యలపరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ సమా వేశంలో భూమాత రైతు సంక్షేమ సంఘం రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షుడు సాదం గట్టయ్య, రాష్ట్ర ఉపాధ్య క్షుడు బానోతు బాలరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారగోని పరమేశ్వర్, రాష్ట్ర సహాయ కార్యదర్శి బోళ్ల బాలరాజు, రాష్ట్ర కోశాధికారి కుమ్మరికుంట్ల రాజయ్య, రాష్ట్ర ఆఫీస్ ఇంచార్జ్ సాంబారి రాజేశ్వర్, రాష్ట్ర కార్య వర్గ సభ్యులు ముక్కెర నరహరి, ఊరడి యాదగిరి, గుగులోతు రమేష్, మోతే వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మోడీ భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర : రాజుర సత్యం

**నిర్మల్ రూరల్, మార్చి28,(జనంసాక్షి) :** కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చే కుట్ర పన్నుతుందని, జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమ నిర్మల్ ఇంచార్జి మాజీ ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం అన్నారు. శుక్రవారం నిర్మల్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశం నేడు పవిపత్కర పరిస్థితులు ఎదుర్కొంటోందని,గత పదేళ్ల పాలనలో బిజెపి పార్టీ భారత రాజ్యాంగాన్ని అవమాన పరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తి ని దెబ్బ తీస్తూ అప్రజాస్వామిక పాలన కొనసాస్తుందని ఘాటుగా విమర్శించారు.జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. అనంతరం కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ మాజీ మున్సిపల్ చైర్మన్ అప్పల గణేష్ చక్రవర్తి, సమర సింహా రెడ్డి, గొంగోని బురజ్, కొండ శ్రీనివాస్, అద్ప శ్రీకాంత్, మఆహమ్మద్ అజార్, వహీద్ అహ్మద్ ఖాన్, ఎంబది రాజేశ్వర్, అయ్యన్నగారి పోశెట్టి, కొడుకుల శ్రీకాంత్, గాజుల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సమాజంలో మహిళలకు సమాన అవకాశాలు

**పాలకుర్తి, మార్చి 28(జనంసాక్షి) :** సమాజంలో పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు పొందుతున్నారని ఎంఈవో పోతుగంటి నర్సయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల గురుకుల పాఠశాలలో మండల సమాఖ్య ఆధ్వర్యంలో మహిళల అక్రమ రవాణా, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకు మహిళలను అక్రమంగా విదేశాలకు రవాణా చేస్తున్న ఘటనలు దేశంలో జరుగుతు న్నాయని అవేధన వ్యక్తం చేశారు. అదేవిధంగా సైబర్ నేరాలపై కూడా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం నరేందర్, సీసీ వెంకటేశ్వర్లు, పాఠశాల ఇంచార్జీ హైమావతీ, వీవోఏలు చిట్యాల మంజుల, పెనుగొండ మంజుల. తదితరులు ఉన్నారు.



# గిరిజనులు ఆర్థికంగా ఎదగాలి : కొమరం ప్రభాకర్

◆ **పీసా గ్రామసభ ద్వారా క్వారీ నిర్వహణకు ఆమోదం తెలిపిన గ్రామస్తులు** ◆ **శ్రీనల్ల పోచమ్మ తల్లి గిరిజన ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్ట్ మాక్స్ సొసైటీ కి నిర్వహణ బాధ్యతలు అప్పగింత**

**మంగపేట మార్చి 28(జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీలకు అండగా ఉంటూ ఆర్థిక సాధికారత సాధించడానికి చేయూతనిస్తుందని ఐటిడిఏ పిసా కోఆర్డినేటర్ కొమరం ప్రభాకర్ అన్నారు. ములుగు ఏజెన్సీ ప్రాంతంలో ఇసుక రీచ్ లను ఆదివాసీలకు కేటాయిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. అందులో భాగంగానే ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని వాడగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని 4, 5 ఇసుక రీచ్ల నిర్వాహన కొరకు పీసా గ్రామసభను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం క్వారీల నిర్వహణ కొరకు తీర్మానాన్ని ప్రవేశపెట్టగా వాడగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని 205 ఎస్టీ ఓటర్లు ఉండగా , 1/3 కోరం ప్రకారంగా 68 హాజరు కావలసి ఉండగా 114 మంది హాజరైనట్లు ప్రభాకర్ తెలిపారు. వాడగూడెం గ్రామంలో 4,5 ఇసుక క్వారి లకు అనుమతి ప్రకటించగా శ్రీ నల్ల పోచమ్మ తల్లి గిరిజన ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్ట్ మాక్స్ సొసైటీ లిమిటెడ్ వారికి చేతులెత్తే విధానం ద్వారా మెజారిటీని సాధించి క్వారీ నిర్వహణ బాధ్యతలను కైవసం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ తోట రవీందర్, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి బద్రు నాయక్, ఎంపీఓ జంపాల మమత , రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి భావన, గ్రామపంచాయతీ కార్యదర్శి వనజ, పోలీస్ అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# జమాల్ పురంలో ఇందిరమ్మ ఇంటికి ముగ్గు భూమిపూజ

**పర్వతగిరి మార్చి, 28: (జనంసాక్షి) :** పర్వతగిరి మండలంలో పైలెట్ ప్రాజెక్టుకు ఎంపిక చేయబడిన జమాల్ పురం గ్రామంలో ల్యాదెల్ల హేమంత్ ఇంటికి టార్గెట్ పూర్తి చెయ్యడంలో భాగంగా వర్ధన్నపేట ఎమ్ ఎల్ ఏ. కే. ఆర్. నాగరాజు ఆదేశాల మేరకు, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు జున్ను కనకయ్య యాదవ్ ముగ్గు భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, బాల్లె మల్లేశం, గోదారి నరేష్, భైరబోయిన సదయ్య, కారింగుల కిషన్, కార్యదర్శి దివ్య, అడ్డూరి సోమయ్య, బండి సారయ్య, గూడూరు సారంగపాణి, పిడుగు ఎల్లయ్య, పిడుగు రమేష్, కొల్లూరి సమ్మయ్య, ల్యాదెల్ల సదయ్య, తదితరులు పాల్గొన్నారు.



# నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి మంత్రి పదవి కేటాయించాలి

◆ టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్



**నర్సంపేట, మార్చి 27 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వంలో మరో ఆరు మంత్రి పదవులను భర్తీ చేయాలని చూస్తున్న నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ నాయకుడు రాజకీయ నిబద్ధతకు నిజాయితీకి నిదర్శనమైన నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి మంత్రి పదవి కేటాయించాలని టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ శుక్రవారం. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ చరిత్రలో ఎన్నోవ్యాయ ప్రయాసాలు ఒడిదుడుకులను అనుభవిస్తూ నర్సంపేట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మంత్రి పదవి ఇవ్వాలని అన్నారు నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలం అమీనాబాద్ గ్రామ సర్పంచిగా తన రాజకీయ ప్రస్థానాన్ని మొదలుపెట్టి సొసైటీ చైర్మన్‌గా డిసిసిబి చైర్మన్‌గా ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా సుదీర్ఘకాలం పనిచేసి పిసిసి సభ్యులుగా ఏఐసీసీ సభ్యులుగా పదవులు చేపట్టి నిబంధత క్రమశిక్షణ కమిట్మెంట్‌కు మారుపేరుగా నిలిచి కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం జీవితాన్ని దార పోసి పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి రాష్ట్ర నాయకుడిగా గుర్తింపు పొంది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి వర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తూ వారు చేపట్టిన పాదయాత్రలో చురుకైన పాత్ర పోషించి 2004 శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీల పొత్తులో భాగంగా నర్సంపేట టికెట్ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కంభంపాటి లక్ష్మారెడ్డికి టికెట్ కేటాయించితే కలత చెందకుండా కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ను ఏకతాటిపై నడిపించి లక్ష్మారెడ్డి గెలుపులో కీలక పాత్ర పోషించాడని 2009లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి కొద్దిపాటి తేడాతో ఓటమి చెందినప్పటికీ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తూ వచ్చారని 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్ కేటాయించకుండా మోసం చేస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మరియు నియోజకవర్గ ప్రజల బలమైన కోరికతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచి నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ఏకైక స్వతంత్ర అభ్యర్థిగా ఎమ్మెల్యేగా గెలుపొంది రాష్ట్రవ్యాప్తంగా ప్రభంజనం సృష్టించారని ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ గుర్తుపై గెలిచిన ఎమ్మెల్యేలు నీతిమాలిన రాజకీయాలు చేస్తూ పదవుల కోసం జంపుజిలానిలుగా మరి టిఆర్ఎస్ పార్టీలో పిరాయిపులకు పాల్పడుతుంటే అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు స్వతంత్ర ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి టిఆర్ఎస్ పార్టీకి ఆహ్వానించినప్పటికీ మంత్రి పదవి ఇస్తామని కోట్ల రూపాయల కాంట్రాక్టులు ఆఫర్లు చేసిన ఆశపడకుండా కాంగ్రెస్ పార్టీని వీడకుండా మాతృ పార్టీపై ప్రేమతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సమక్షంలో ఢిల్లీలో చేరి తన రాజకీయ నిబద్ధతను చాటుకోవడం జరిగిందని గుర్తు చేశారు 2014 నుండి 2018 వరకు ఎమ్మెల్యేగా నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధికి కష్టపడి పని చేస్తూ అప్పటి అధికార పార్టీ ఎన్ని రకాలుగా ఇబ్బందులకు గురి చేసిన నిఖర్సగా ఎదుర్కొంటూ కాంగ్రెస్ పార్టీని కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చిన గొప్ప గొప్ప నాయకుడు.2018 ఎన్నికల ముందు టీపీసీసీ అధ్యక్షులు కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ప్రజా చైతన్య బస్సు యాత్రను ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ముందుండి నిర్వహిస్తూ ముందుకు నడపారన్న విషయాన్ని గుర్తు చేశారు 2018 ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓడిపోయినప్పటికీ నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పార్టీ కోసం నిలబడే వ్యక్తిగా గుర్తింపు పొందిన నాయకుడని దాదాపు నర్సంపేట నియోజకవర్గం ఏర్పడి 45 ఏళ్ల చరిత్రలో చేతి గుర్తుపై గెలిచిన దాఖలాలు లేకపోగా మొదటిసారి నర్సంపేట గడ్డపై కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై గెలిచి చరిత్ర తిరిగరాశాడన్నారు కానీ తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వ అధిష్టానం పార్టీలు ఫిరాయింపులు చేసిన వారికి కొత్తగా వివిధ పార్టీల నుండి పదవుల కోసం పార్టీలోకి వచ్చిన వారికి మంత్రి పదవులను ఇవ్వడం వరంగల్ ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకుడిగా ఉండి కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో త్యాగాలు చేసిన వారిని గుర్తించి మంత్రి పదవి ఇవ్వకుండా వరంగల్ ఉమ్మడి జిల్లా అదేవిధంగా నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ను నిరాశకు గురి చేయడం సరికాదని వారు అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వంలో భర్తీ చేయనున్న మంత్రి పదవుల్లో రాజకీయ నిబద్ధతకు నిదర్శనం సీనియార్టీ సమర్థత అధికారంలో ఉన్న లేకపోయినా కార్యకర్తలను పార్టీని కంటికిరెప్పలా కాపాడుకునే ఎమ్మెల్యేకు మంత్రి పదవిని కట్టబెట్టి కాంగ్రెస్ పార్టీ వీడకుండా టిఆర్ఎస్ పార్టీ ప్రలోభాలకు లొంగకుండా కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన నాటి త్యాగాన్ని గుర్తించి మంత్రి పదవి ఇచ్చి గౌరవించి కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన వారికి న్యాయం జరుగుతుందని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి పనిచేసిన ప్రతి నాయకుడికి న్యాయం చేకూరుతుందనే నమ్మకాన్ని కల్పించడంతో పాటు పార్టీని నమ్ముకుని దశాబ్ద కాలంగా పార్టీ కోసం ప్రజల కోసం నియోజకవర్గ అభివృద్ధి కోసం పని చేసిన ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్, తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ విజ్ఞప్తి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఓబీసీ అధ్యక్షులు ఓర్సు తిరుపతి, నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మల పెల్లి సందీప్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు భూసాని సుదర్శన్, బీరం భరత్ రెడ్డి, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్ప నాగ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి జన్ను మురళీ, నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ములుకల మనీష్, పున్నం రాజు, భూక్య గణేష్, కొత్తగట్టు ప్రశాంత్, పాల్గొన్నారు.

## మల్లూరు ఉన్నత పాఠశాలను బైఫరికేషన్ చేయాలి : ఎస్ఎఫ్ఐ




**మంగపేట మార్చి 28(జనంసాక్షి) :** మండలంలోని మల్లూరు ఉన్నత పాఠశాలను వెంటనే 'బైఫరికేషన్' చేయాలి అని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తొకల రవి డిమాండ్ చేశారు. శుక్రవారం కమలాపురం ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో జాగటి రవితేజ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించగా ముఖ్యఅతిథిగా తోకల రవి హాజరయ్యారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ మండలంలోని మల్లూరు ఉన్నత పాఠశాలలో 1వ తరగతి నుండి 10 వ తరగతి వరకు ఒకే పాఠశాలలో విద్యను కొనసాగిస్తూ పూర్తిస్థాయిలో ఉపాధ్యాయుల నియామకాలు లేకుండా ఉండడంతో విద్యార్థులకు తీవ్రస్థాయిలో అన్యాయం జరుగుతుందని ఆవేదనను వ్యక్తపరిచారు. 1-10 తరగతులు ఉండగా 8వ తరగతి నుండి 10 వ తరగతి విద్యను అభ్యాసించే విద్యార్థులకు ఫిజిక్స్ వంటి సబ్జెక్టుకు ఉపాధ్యాయుడి పోస్టు, ఇతరత్రా పోస్టులు లేకపోవడంతో విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని రవి అన్నారు. గతంలో నుండి కూడా పాఠశాలలో చదివేటువంటి విద్యార్థులకు న్యాయం చేకూర్చే విధంగా బైఫరికేషన్ చేయాల్సిందిగా ఉన్నతాధికారుల దృష్టికి కూడా వెళ్లడం జరిగిందని అయినా కూడా నేటి వరకు కూడా బైఫరికేషన్ చేయకపోవడం దారుణమని వారన్నారు. పాఠశాలను బైఫరికేషన్ చేయకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు మిగతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులు స్వామి, నర్సింగారావు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగింత



**చిట్యాల,(జనంసాక్షి) :** ఇటీవల మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న మండలంలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన గద్దల ప్రవీణ్ కు సెల్ ఫోన్ ను తిరిగి పోలీసులు అప్పగించారు. మొబైల్ ఫోన్ పోగొట్టు కున్నట్లు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, సి ఈఐఆర్ టెక్నాలజీ సహకారంతో విచారణ జరిపి మొబైల్ ఫోన్ గుర్తించినట్లు ఎస్సై జి శ్రావణ్ కుమార్ తెలిపారు .దొరికిన మొబైల్ ఫోన్‌ను తిరిగి శుక్రవారం అప్పగించినట్లు ఆయన తెలిపారు. మొబైల్ ఫోన్ గుర్తించడంలో కృషి చేసిన కానిస్టేబుల్ లాల్ సింగ్ ను ఎస్సై శ్రావణ్ కుమార్ అభినందించారు.

## ప్రజల సౌకర్యార్థం ఆర్.ఓ. ప్లాంట్

◆ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల ప్రతినిధి , మార్చి 28 (జనంసాక్షి) :మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో ప్రజల సౌకర్యార్థం ఆర్.ఓ. ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్‌ను ఆర్డీఓ శ్రీనివాసరావు, ఆలయ ఫౌండేషన్ ప్రతినిధులు చిర్ర రాజు, పాంపాటి అనిల్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాజస్వ మండల అధికారి కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం ఎంతో మంది ప్రజలు వస్తుంటారని, వారి సౌకర్యార్థం దాదాపు 40 వేల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్ 1 గంటకు 80 లీటర్ల నీటిని అందిస్తుందని తెలిపారు. కార్యాలయానికి, ప్రజల కొరకు ఆలయ ఫౌండేషన్ వారు వాటర్ ఫిల్టర్ అందించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో రేషన్ షాపులకు సన్న బియ్యం అందించాలి



**చిట్యాల, మార్చి 28(జనంసాక్షి) :**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా సకాలంలో రేషన్ షాప్‌లకు తరలించాలని భూపాలపల్లి జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ పెరుమండ్ల రాములు, ఎసి ఎస్ఓ వేణు కోరారు. చిట్యాల ఎంఎల్ఎస్ పాయింట్ శుక్రవారం ఆయన సందర్శించారు. అనంతరం రిజిస్టర్లు తనిఖీ చేసి, సకాలంలో భూపాలపల్లి, గణపురం, రేగొండ ,చిట్యాల, టేకుమట్ల, మొగుళ్ళపల్లి ,ఆరు మండలాలకు, 176 రేషన్ షాపులకు, 14,844 క్వింటాల రేషన్ బియ్యం సరఫరా చేసి లబ్ధిదారులకు సకాల ంలో అందించాలని చిట్యాల గోదాం ఇన్చార్జి గంగాధరి రాజును ఆదేశించారు, కాగా శుక్రవా రం వరకు 110 రేషన్ షాపులకు బియ్యం సరఫరా చేసినట్లు గోదాం ఇంచార్జ్‌రాజుతెలిపారు.

## ఎమ్మెల్యే అండతోనే గిరిజనులపై దాడి



**పాలకుర్తి, మార్చి 28(జనంసాక్షి) :** స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అండతోనే అగ్రవర్ణాలు గిరిజనులపై దాడి చేశారని బీఆర్ఎస్ గిరిజన సంఘం మండల నాయకుడు. బానోతు మహేందర్ నాయక్, ధారావత్ యాకూబ్ నాయక్ విమర్శిం చారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. పాలకుర్తిలో 17 ఏళ్ల క్రితం మండలంలోని బమ్మెర పెద్దతండాకు చెందిన బానోతు చత్రు నాయక్ 316 గజాల భూమిని కొనుగోలు చేశాడని పేర్కొన్నాడు. అయితే అట్టి భూమికి ఏ మాత్రం సంబంధం లేని వ్యక్తులు ఎర్రబెల్లి రాఘవరావు, పాలకుర్తి మాజీ సర్పంచు వీరమనేని యాకాంతరావు ఘటన స్థలానికి వచ్చి గొడవకు దిగారని ఆరోపించారు. చత్రు నాయక్ అతని బంధవులను దూషించి దాడి చేశారని పేర్కొన్నారు. వెంటనే దాడి చేసిన వ్యక్తులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో చత్రు నాయక్, మాజీ సర్పంచు మహేందర్ నాయక్, ప్రవీన్, అంజన్న. నరేష్, సురేష్ ఉన్నారు.